వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పరిశీలిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

విధులను సమర్థవంతంగా నిర్వహించండి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

వేములవాడ, మే 12 : ఎన్నికల విధులకు హాజరైన సిబ్బంది సమర్థవంతంగా విధులను నిర్వహించి ప్రశాంత వాతవరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేములవాడ నియోజకవర్గంలోని పార్లమెంటు ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు సెంటర్‌ను ఆయన సందర్శించి, మాట్లాడారు. సిబ్బందికి కేటాయించిన పోలింగ్ స్టేషన్‌కు చేరుకోగానే ఏర్పాట్లను మరోసారి చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు జరుగుతున్న ప్రక్రియను, ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అందుబాటులో ఉండే అధికారులకు సమాచారం అందించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. వేసవి కాలం సందర్భంగా తప్పనిసరిగా షామియానాలు, తాగునీటి వసతిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 6.30 నిమిషాలకు కల్లా సిబ్బంది పూర్తి స్థాయిలో మాక్‌పోలింగ్ నిర్వహించి 7 గంటల కల్లా ఓటర్లకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. యంత్రాల్లో ఏదైనా లోపాలుంటే వెంటనే వాటిని సరిచేసుకునేందుకు సంబంధిత అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. మున్సిపల్ పరిధిలోని నాంపల్లిలో మహిళలకు 200వ పోలింగ్ స్టేషన్‌ను మోడల్ పోలింగ్ స్టేషన్‌గా ఏర్పాటు చేశామన్నారు. దివ్యాంగుల కోసం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 176వ పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఆదర్శ మోడల్ పోలింగ్ స్టేషన్‌ను వేములవాడ మండలంలోని చింతల్ ఠాణా 202 పోలింగ్ స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. సోమవారం పోలింగ్ ముగిసిన అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే యంత్రాలను అందజేయాల్సి ఉంటుందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో 260 పోలింగ్ కేంద్రాలుండగా 27 సెక్టార్లలో 27 మంది రూట్ అధికారులను నియమించామని తెలిపారు. 1400 మంది సిబ్బంది విధులకు హాజరవుతుండగా అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండేలా మరికొంతమంది సిబ్బందిని అదనంగా నియమించామన్నారు. నియోజకవర్గంలోని 130 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఇక్కడ ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి, ఆర్డీవో రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పోలింగ్ సామగ్రిని సరిచూసుకుంటున్న ఎన్నికల సిబ్బంది

ఓటేద్దాం రండి

పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

మొత్తం పోలింగ్ ప్రాంతాలు : 318
పోలింగ్ కేంద్రాలు : 547
సమస్యాత్మక ప్రాంతాలు : 48
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు : 58

రాజన్న సిరిసిల్ల, మే 12 (నమస్తే తెలంగాణ) : నేడు జరుగనున్న లోక్‌సభ ఎన్నికలకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయా నియోజకవర్గాలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఆదివారం ఎన్నికల సిబ్బంది ఈవీఎంలు, సామగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. 1500 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సిబ్బందికి ఎస్పీ అఖిల్‌మహాజన్ దిశానిర్దేశం చేశారు. జిల్లాలో మొత్తం 318 ప్రాంతాల్లో 547 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో 48 సమస్యాత్మక ప్రాంతాల్లో 58 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

మండలానికో ఎస్ఐ స్థాయి అధికారితో పెట్రోలింగ్ పార్టీలు, 57 రూట్ మొబైల్స్, 13 క్విక్ రియాక్షన్ టీంలు, 6స్టయింగ్ ఫోర్స్ 2స్పెషల్ స్టయికింగ్ టీమ్‌లు ఏర్పాటు చేశారు. ఇందులో శిక్షణ కానిస్టేబుళ్లను ఈఎన్నికల్లో వినియోగిస్తున్నారు. పోలింగ్ ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు నిర్వహించనున్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించిన అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, సిరిసిల్ల, వేములవాడ రెండు సెగ్మెంట్ పరిధిలో 4లక్షల 72వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. తాగునీరు, టాయిలెట్లు, టెంట్లు ఇతర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. దివ్యాంగుల కోసం ట్రైసైకిళ్లు అందుబాటులో ఉంచామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కూలర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పారామెడికల్ సిబ్బంది, 50 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. పోలింగ్ పూర్తయిన వెంటనే ఈవీఎంలను కరీంనగర్ ఎస్ఆర్ ఆర్ కళాశాలలోని స్ట్రాంగ్ రూంలకు పోలీసు బందోబస్తు మధ్య తరలించేలా ఏర్పాట్లు చేశామన్నారు.

రుద్రంగి, మే 12 : రుద్రంగి మండలంలో ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల అధికారి తెలిపారు. వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండలం కేంద్రంతో పాటు మానాల, గిరిజనతండా గ్రామాల్లో మొత్తం 13,237 మంది ఓటర్లు ఉన్నారని, 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచామని ఎస్ఐ అశోక్ తెలిపారు.

కోనరావుపేట, మే 12: ఎన్నికల్లో భాగంగా పోలింగ్ అధికారులు ఆయా గ్రామాలకు చేరారు. మండలంలో 43 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 34,642 ఉండగా ఇందులో పురుషులు 16,892, స్త్రీలు 17,750 మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు కోరారు.

చందుర్తి, మే 12 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. పీవో, ఏపీవో, ఓపీవోలు చేరుకోగా అక్కడే పోలింగ్ కేంద్రాల్లో బస ఏర్పాట్లు చేశారు. మండల వ్యాప్తంగా 33 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

వీర్నపల్లి, మే 12 : మండలంలోని 16 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఈవీఎంలతో కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సెక్టార్ అధికారులు జ్యోతి, జనార్దన్ పేర్కొన్నారు. సమస్యాత్మాక కేంద్రాల్లో ప్రత్యేక బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ రమేశ్ తెలిపారు.

ఇల్లంతకుంట, మే 12 : పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ జావిద్ అక్బర్ అన్నారు. మండలంలోని 33 గ్రామాలకు 40067 మంది ఓటర్లకు 58 బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు.

బస్సుల్లో తరలివెళ్తున్న పోలింగ్ సిబ్బంది

వీర్నపల్లి : పోలింగ్ కేంద్రానికి చేరుకుంటున్న సిబ్బంది

వేములవాడ: బస్సులో కేంద్రానికి వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

కోనరావుపేట: నాగారం గ్రామానికి చేరిన పోలింగ్ అధికారులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- 1500 మందితో పార్లమెంట్ ఎన్నికలకు బందోబస్తు
- ఎస్పీ అఖిల్ మహాజన్

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ, మే 12: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఆదివారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు ఎన్నికల విధులను కేటాయించి మాట్లాడారు. పటిష్ట ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. 1500 మంది పోలీసులతో జిల్లా, కేంద్ర బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు, రోడ్ మొబైల్స్ ఇతర ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్ర చారి, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

వేములవాడ నియోజకవర్గంలో ఎన్నికల విధులకు హాజరైన పోలీసులు

వృద్ధాశ్రమంలో మదర్స్ డే వేడుక

వృద్ధాశ్రమంలో మదర్స్ డే వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న వృద్ధులు

సిరిసిల్ల రూరల్, మే 12: తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో ఆదివారం మదర్స్ డే వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ కోఆర్డినేటర్ మమత, అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకటేశ్, వృద్ధులు, సిబ్బంది ఉన్నారు.

అధైర్యపడద్దు.. అండగా ఉంటాం

- బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్
- వీర్నపల్లిలో బాధిత కుటుంబాలకు పరామర్శ

వీర్నపల్లి, మే 12 : అధైర్యపడద్దు అండగా ఉంటామని కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ భరోసానిచ్చారు. మండల కేంద్రానికి చెందిన తిమ్మాపూర్ ప్యాక్స్ డైరెక్టర్ జోగినిపల్లి నాగేశ్వర్‌రావు తల్లి భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ నాయకుడు కమటం రజనీ నానమ్మ ఎల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను వినోద్‌కుమార్ పరామర్శించి భాగ్యలక్ష్మి, ఎల్లవ్వ చిత్రపటాలకు నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ గు గులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూలా, సెస్ డైరెక్టర్ మా డ్గుల మల్లేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ చాంద్‌పాషా, ఆర్బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు ఎడ్ల సాగర్, మండల కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, మహిళ, యువజన విభాగం మండలాధ్యక్షుడు గుగులోత్ కళ, సామల్ల దేవరాజు, ఉపసర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు బోయిని రవి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మ ల్లారపు అరుణ్‌కుమార్, నాయకులు ఉన్నారు.



బీఆర్ఎస్ కార్యకర్త రజనీ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వినోద్‌కుమార్

రాజన్న సన్నిధిలో పూజలు

వేములవాడ, మే 12: వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలిసి కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఆదివారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, కౌన్సిలర్లు విజయ్, మారం కుమార్, శంకర్, రామచందర్, మహేశ్, నాయకులు రామతీర్థపు రాజు, శ్రీకాంత్ గౌడ్, వెంకట్ రెడ్డి, వాసాల శ్రీనివా స్, అంజద్ పాషా, పోతు అనిల్, ప్రేమ్‌చారి, మైలారపు రామ, అఫ్రోజ్ ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



గాలిపెల్లిలో జరిగిన క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు

ఇల్లంతకుంట, మే 12 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని నోవా దవాఖాన డాక్టర్ రఘు రాంరెడ్డి, ఎండీ శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గాలిపెల్లి గ్రామంలో దవాఖాన ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడల ద్వారా మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఈ పోటీలో మొదటి బహుమతి సాధించిన ముత్యం పేట క్రీడాకారులను అభినందించి రూ.40 వేలు, ద్వితీయ బహుమతి సాధించిన సంకెపెల్లి క్రీడాకారులకు రూ.20 వేల నగదును అందించామన్నారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

ఆలయంలో భక్తులు

వేములవాడ టౌన్, మే 12 : వేసవి సెలవుల సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయం ఆదివారం భక్తులతో రద్దీగా కనిపించింది. రాజన్నకు కోడె మొక్కు తీర్చుకున్నారు.ఆలయంలో భక్తులు క్యూలో నిలబడి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు ఆర్జిత సేవలను రద్దు చేశారు. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.14 లక్షల ఆదాయం సమకూరినట్లు, రాజన్నను దాదాపు 20వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.

నర్సింగాపూర్‌లో అకాల వర్షం

- పిడుగుపాటుకు ఆవు మృతి

చందుర్తి, మే 12: రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం అకాల వర్షం కురిసింది. దీంతో పిడుగు పడడంతో గ్రామంలోని పూడూరి మల్లారెడ్డికి చెందిన ఆవు మృతిచెందింది. ఆవులు మేపుతుండగా ఈ ఘటన జరిగిందని, ఆవు ధర రూ.50 వేలకు పైనే ఉంటుందని రైతు వాపోయాడు. తన కుటుంబ పోషణకు ప్రధాన ఆధారం కోల్పోయినట్టు ఆవేదన వ్యక్తం చేశాడు.

ఆకట్టుకుంటున్న మోడల్ పోలింగ్ కేంద్రాలు

సరస్వతీ శిశు మందిర్ పాఠశాల పోలింగ్ కేంద్రం లో ఏర్పాటు చేసిన స్వాగత తోరణం

కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పురాతన గడి బురుజులు, రాతి నగిషీలతో చెక్కిన పురాతన గడి కోనేరు, మెట్లను పేయింటింగ్ రూపంలో వేసి పోలింగ్ బూత్‌ను తీర్చిదిద్దారు. ఓటర్లకు స్వాగతం పలికేలా ద్వారాన్ని సుందరంగా అలంకరించారు. అలాగే, స్థానిక సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మహిళా ఓటర్లకు స్వాగతం పలుకుతూ తీర్చిదిద్దిన పోలింగ్ కేంద్రం ఆకట్టుకుంటున్నది. -కోరుట్ల, మే 12

మద్యం పట్టివేత

సిరిసిల్ల రూరల్, మే 12: తంగళ్లపల్లి మండలంలో అనుమతి లేకుండా నిల్వ ఉంచిన మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. తంగళ్లపల్లి మండలం బాలమల్లుపల్లెలో బాలకిషన్ వద్ద రూ.5వేల విలువ చేసే 32 బీర్లను పట్టుకుని,కేసు నమోదు చేశారు. అదే విధంగా మండేపల్లిలో బండి ప్రసాద్ వద్ద రూ.10,450 విలువ చేసే 19.5 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుల్ నరేందర్, సందీప్, ఫారూఖ్, హోంగార్డు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.